# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శుక్రవారం | 25 | జూలై | 2025 | పేజీలు: 5




# గిరిజన విద్యార్థులకు ల్యాప్ ట్యాప్ లు

## ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా



**ఆదిలాబాద్ బ్యూరో జులై 28, (ప్రజా జ్యోతి)** ఉట్నూర్ మండలంలోని గిరిజ న విద్యార్థులకు ల్యాప్ టాప్ లు పంపిణీ చేయడం జరిగింద ని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ -ఉట్నూరు ప్రాజెక్టు అధి కారి ఖుష్బూ గుప్తా తెలిపారు. సోమవారం ప్రాజెక్టు అధికారి ఛాంబర్ లో ఉన్నత విద్య కో ర్సులలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన గిరిజన విద్యార్థ లకు ప్రోత్సాహకంగా ల్యాప్ టాప్ లు అందించారు. ఈ సం దర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యలో తమ ప్రతిభ కనబరిచి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. మండలంలోని హస్నాపూర్ గ్రామానికి చెందిన జాదవ్ గౌతమ్ కు యు. పి. ఎస్. సి. పరీక్షలకు, కడెం మండలం చిన్న బెల్లాల్ గ్రామానికి చెందిన కుడిమెత మహేష్ కు సిద్దిపేట జిల్లాలోని కొరపాకలో ఎల్. ఎల్. బి. తృతీయ సంవత్సరం చదువుల కొరకు, నార్నూర్ మండలం బీంపూర్ గ్రామానికి చెందిన జాదవ్ శ్రావణ్ కు భువనేశ్వర్ లో జె. ఈ. ఈ. మెయిన్స్ ఐ. ఐ. టి. చదువుల కొరకు, కడెం మండలం పెద్దూరు గ్రామానికి చెందిన నాగవత్ రేవంత్ కు గౌహతిలో ఐ. ఐ. టి. బి. టెక్ చదువు కొరకు, సిరికొండ మండలం ధర్మసాగర్ గ్రామానికి చెందిన జవాన్ స్వప్న కు అలహాబాద్ లోని జె. ఈ. ఈ. మెయిన్స్ పరీక్షల కొరకు, దస్తురాబాద్ మండలం ఎర్రగుట్ట గ్రామానికి చెందిన భుక్య అఖిల్ కు ధన్బాద్ లోని ఐ. ఐ. టి. చదువుల కొరకు, నార్నూర్ మండలం తాడిహత్నూర్ గ్రామానికి చెందిన పవర్ తేజ్పాల్ కు జె. ఈ. ఈ. పరీక్షల కొరకు వారి తల్లిదండ్రుల సమక్షంలో పై చదువుల నిమిత్తం ల్యాప్ టాప్ లను అందించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని పట్టుదలతో సాధించాలని ఆకాంక్షించారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## ఆదిలాబాద్‌లోని కెఆర్ కె కాలని బస్తీ దవాఖానా ఆకస్మిక తనిఖీ

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో జులై 28,(ప్రజా జ్యోతి)** సీజనల్ వ్యాధుల పట్ల అప్ర మత్తంగా ఉండాలని జిల్లా కలె క్టర్ రాజర్షి షా అన్నారు. సోమ వారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మికంగా జిల్లా కేంద్రం లోని కే ఆర్ కే కాలనీ లో ఉన్న బస్తీ దవాఖాన, ఆయుష్మాన్ ఆరో గ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సంద ర్శించి తనిఖీ చేశారు. ఈ సం దర్శనలో దవాఖానలో సరిపడి నంత మందుల స్టాక్ ఉందో లే దో అనే విషయాన్ని పరిశీలిం చారు. రోగులకు అందుతున్న వైద్య సేవల నాణ్యత పై అధి కారులను ..మిగతా 2లో

# ఘనంగా ఆండాళ్(గోదాదేవి)

## తిరు నక్షత్రం (పుట్టినరోజు) వేడుకలు

2





మిగతా 2లో

5

# విద్యార్థులకు మెరుగైన నా ణ్యమైన విద్య అందించాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి...

ప్రశ్నించారు. దవా ఖాన నిర్వాహణకు సంబంధిం చిన రిజిస్టర్లను, రోగుల నమో దు వివరాలను, ఔషధాల జా బితాను, స్టోర్ రూమ్, అటెండె న్స్ రిజిస్టర్, ప్రయోగశాల పరీక్ష లు నమోదు చేస్తున్నది లేనిది, మందులు ప్రాపర్ గా ఉన్నాయ లేవా, ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అం దుబాటులో ఉన్నాయా లేదో చెక్ చేశారు. ఈ సందర్భంగా ఆ సుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడుతూ వైద్యసేవలు అందిస్తున్న తీరును అడిగి తె లు సుకొని, వర్షాకాలంలో త గు జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రత పాటిస్తూ శుభ్రంగా ఉండాలని సూచించారు. వైద్య సిబ్బందితో మాట్లాడి, వైద్య సిబ్బంది సమయపాలన పా టించాలని, ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందిం చాలనే దిశగా కొన్ని సూచనలు చేశారు. ప్రభుత్వ ఆరోగ్య కార్య క్రమాల అమలులో పారదర్శక త, సమర్ధత ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి. శ్రీ నివాస్, స్టాఫ్ నర్స్ సుమలత, ల్యాబ్ టెక్నీషియన్ వెంకన్న, తదితరులు ఉన్నారు.

## కమల్కోట్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్

*గ్రామల ప్రతి పౌరుడు నేర నివారణలో భాగస్వామి కావాలి*



**ఖానాపూర్ జూలై 28 (ప్రజాజ్యోతి)** గ్రామాల్లో ప్రతి పౌరులు నేర నివారణకు పాటుపడాలని ఎఎస్పీ రాజేష్ మీనన్ అన్నారు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఆదేశాల మేరకు సోమవారం మామడ మండలం కమల్కోట్ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్ర మంలో అనుమతులు లేకుండా నడుపుతున్న 70 ద్విచక్రవాహనాలు, 1 ఆటోమొబైల్ వాహనాలు స్వాధీనం చేసుకొని, సంబంధిత నిబంధనల ప్రకారం జరిమానాలు విధించారు ఈ సందర్భంగా నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా మాట్లాడుతూ సైబర్ నేరాలు, ట్రాఫిక్ సమస్యలు,నిషేధిత మత్తు పదార్థాల వినియోగం,సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యత,మద్యం సేవనం, మైనర్ల చేత వాహనాల నడపడం వంటి సామాజిక మలినతలపై విపులంగా వివరణ నిచ్చారు. అలాగే ఆస్తి సంబంధ నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకం అని స్పష్టంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ ఏ ఎస్పీ రాజేష్ మీన తో పాటు, సోన్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ రెడ్డి, మామడ ఎస్ఐ అశోక్, లక్ష్మణా చందా ఎస్ఐ శ్రీనివాస్, మిగతా పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నాందేవ్ కాంబ్లే సేవలు మరువలేనివి

*మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జనార్ధన్*

**నార్నూర్ జులై 28(ప్రజా జ్యోతి)** నాందేవ్ సేవలు మరువలేమని అన్నారు సోమవారం మండలంలోని గుంజాల గ్రామంలో డిసిసిబి మాజీ చైర్మన్ స్వర్గీయ కాంబ్లే నామ్ దేవ్ నాలుగో వర్ధంతి పాల్గొని చిత్రపటానికి పూలమాల అర్పించారు ఆత్మకు శాంతి కలగాలని కోరారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దళిత సమాజానికి ఎంతో కృషి చేశారని సమాజాన్ని జాగృతి పరిచారన్నారు ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న దళితులకు కోసం ఎంతో కృషి చేశారని అయినా గుర్తు చేశారు వర్ధంతిలో పోక్స్ చైర్మన్ ఆడే సురేష్ టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాసిం తుకారం దిగంబర్ సుల్తాన్ ఖాన్ అన్నాభావు సాతే జిల్లా అధ్యక్షులు కాంబ్లే ఉద్ధవ్ నరసయ్య కేశవ్ మాధవ్ కాంబ్లే సాంబయ్య జాదవ్ రాందాస్ బంధుమిత్రులు పాల్గొన్నారు.



# రాజ్ గోండు సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూ రావు ప్రమాణ స్వీకారం విజ యవంతం

- పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్య వాదములు
- సాయం పై విమర్శలు మాను కొని కలిసి సమాజ శ్రేయ-స్సుకు పాటుపడండి
- రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగం వి షం రావు



**ఆదిలాబాద్ బ్యూరో జూలై 28 (ప్రజాజ్యోతి)** రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు గా సోయం బాపూ రావు ప్రమాణ స్వీకారం కార్య క్రమం విజయవంతం అయింద ని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కా ర్యదర్శి మంగం విషంరావ్ అ న్నారు. సోమ వారం ఉట్నూ రు లోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదిలా బాద్ జిల్లా కేంద్రం లోని ఎస్ టి యు భవన్ లో ఆదివారం ని ర్వహించిన రాజ్ గోండు సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సో యం బాపూ రావు మాజీ పార్ల మెంట్ సభ్యులు ప్రమాణ స్వి కారం కార్యక్రమాన్ని విజయవం తం చేసిన ప్రజలకు, నాయకు లు, సార్ మెడీలకు, గ్రామ పటే ల్ లకు, డోల్ పేప్రే, కలికొమ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలి పారు. సంస్కృతి సంప్రదాయం ఆధారంగా జల్, జంగల్, జమీ న్, కో సం పోరాటం చేసిన కుం రంభీము విగ్రహా నికి పూలమా ల వేసి నివాళులు అర్పించి ర్యాలీగా ఎస్ టియు భవన్ చే రుకుని లో గొండ్వానా జెండా ఆవిష్కరణ చేసిన సోయం బా పూరావు దేవతలకు పూజలు నిర్వహించి స్టేజీ పై ఆసీనులై స్వాగతం అట పాటల తో కో రేంగాయ స్వంత్ మహారాజ్ చేతిలతో ప్రమాన స్వీకారం చే యడం జరిగిందని అన్నారు. జాతీయ నాయకుల ఉపన్యా సం, సన్మానం కూడా జరిగింద ని అన్నారు. జివో 49 అమలు నిలుపుదల, రద్దు కోసం సో యం బాపూరావు ఢిల్లీ వరకు పోరాటం చేస్తాం అని ప్రకటిం చారని పే ర్కొన్నారు. అనేక వి షయాలు ఆదివాసి గిరిజనుల సమస్యల పై తీర్మాణాలు కూ డా చేయడం జరిగిందని అన్నా రు. రాజ్ గోండు సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బా పూరావు మాజీ పార్లమెంట్ స భ్యుని పై విమర్శలు చేస్తున్నా రని, వారు సోయం బాపూరా వు ఎదుగుదలను జీ ర్ణించుకో లేక చౌకబారు విమర్శలు చే స్తున్నారని ఆగ్రహం వ్యక్తం చే శారు. ఎన్నడూ ఏ ఒక సంఘం ప్రమాణ స్వీకార కార్య క్రమం చేయని విధంగా రాజ్ గోండు సేవ సమితి గోండు, పర్ధాన్, కొలాం, తోటి, అంద్, నాయక పోడ్ తెగల ఆత్మ గౌరవానికి నిలువెత్తుగా నిలిచిన మహో న్నతా వ్యక్తి సోయం బాపూరా వు అని కొని యాడారు. సమా జ అభివృద్ధి కోసం గల్లీ నుంచి ఢిల్లీ వరకు వెళ్లి అతి కొద్దీ రోజు లోనే జివో 49.ని నిలుపుదల చేసిన వ్యక్తి పై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరిం చారు. మీ చౌకబారు విమర్శలు మాని సమాజ అభివృద్ధి కోసం కలిసి పాటు పడాలని వారు కో రారు. సోయం చేసిన ఉద్య మాల వలన బతికిన వారు నే డు ఆయనను విమర్శలు చేస్తే రాజ్ గోండు సేవ సమితి చూ స్తూ ఊరు కోదని హెచ్చరించా రు. ఈ కార్యక్రమంలో మంగం విషంరావ్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి రాజ్ గోండు సేవ సమితి, తోపాటు గేడం నిరంజన్ జిల్లా ప్రధాన కార్యదర్శి,ఆత్రం ప్రకాష్ డివిజన్ అధ్యక్షులు, పుర్క గ జానంద డివిజన్ గౌరవ అధ్య క్షులు, ఆత్రం కాశీరంఉట్నూర్ ప్రధాన కార్యదర్శి, తొడసం భీ మ్ రావు,ఆత్రం బ్రాహ్మణంద్ తదితరులు పాల్గొన్నారు.

# బిందు సేద్య పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*ఉద్యాన అధికారిని ఎం స్పందన*

**ఖానాపూర్ జూలై 28 (ప్రజా జ్యోతి )** ప్రభుత్వపరంగా రాయితీపై వస్తున్న బిందు సేద్య పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఖానాపూర్ ఉద్యానవన అధికారిని ఏం స్పందన కోరారు. బిందు సేద్యం (డ్రిప్ ఇరిగేషన్) అంటే నీటిని నేరుగా మొక్క వేర్లకు చుక్కల రూపంలో అందించే ఒక నీటిపారుదల పద్ధతని అన్నారు ఈ మేరకు మండలంలోని బావా పూర్ గ్రామంలో గల పసుపు పత్తి తోటలో బిగించిన బిందు సేద్య వ్యవస్థను సందర్శించారు. బిందు సేద్యం వలన కలిగే ఉపయోగాలను రైతులకు వివరించారుబిందు సేద్యంతో నీటిని చాలా పొదుపుగా ఉపయోగించవచ్చని ఎరువులు ఇతర పోషకాలను నీటితో కలిపి మొక్కలకు బిందు సేద్యం ద్వారా అందించవచ్చని అలాగే బిందు సేద్యం వల్ల, నేల ఉపరితలం తక్కువగా తడుస్తుంది, కాబట్టి కలుపు మొక్కలు పెరిగే అవకాశం తగ్గుతుందని అన్నారు బిందు సేద్యం మొక్కలకు నీరు అందించడం వలన అధిక దిగుబడులు పొందవచ్చని స్పందన తెలిపారు నాలుగు రకాల ఉపయోగాలు కలిగిన బిందు సేద్య పద్ధతిని ప్రతి రైతు అలవర్చుకొని అమర్చుకోవాలని ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ రైతులకు బిందు, తుంపర సేద్య పరికరాలపై సబ్సిడీ ఇస్తుందని తెలిపారు ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్ మండలాలో ఆయిల్ పామ్ తోటలు పెట్టుకున్న రైతులు సైతం బిందు సేద్యం అమర్చుకోవాలని అలాగే పండ్ల తోటలకు, కూరగాయల తోటలకు, పసుపు, పత్తి, మొక్కజొన్న అన్ని ఉద్యాన పంటలకు సబ్సిడీ ఉద్యానవన శాఖ కల్పిస్తుందని అన్నారు ఈ మేరకు సబ్సిడీ వివరాలను చేశారు. 100% సబ్సిడీ: షెడ్యూల్డ్ కులం దళిత షెడ్యూల్డ్ తెగ గిరిజన రైతులకు అందుబాటులో ఉందిని, 90% సబ్సిడీ: చిన్న సన్నకారు రైతులకు, వెనుకబడిన తరగతి (బిసి )రైతులకు అందుబాటులో ఉందిని తెలిపారు. 80% సబ్సిడీ: ఇతర వర్గాల రైతులకు అందుబాటులో కలిగిన ఈ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి ఉద్యాన అధికారిని ఏం స్పందన తెలిపారు.

# ఆలయాల్లో గృహాల్లో ఘనంగా ఆండాళ్( గోదాదేవి)

*తిరు నక్షత్రం (పుట్టినరోజు) వేడుకలు*



**ఖానాపూర్ జూలై 28( ప్రజా జ్యోతి )** తన భక్తితో భగవంతుని మెప్పించి వివాహమాడిన పరమ భక్తురాలు ఆండాళ్ దేవి (గోదాదేవి) తిరునక్షత్రం పుట్టినరోజు వేడుకలు ఆయా వైష్ణవ సాంప్రదాయ ఆలయాల్లో ఘనంగా సోమవారం జరిగాయి ప్రత్యేక శ్రావణమాస పాల్గుణ నక్షత్రం రోజు అమ్మవారు ఆండాళ్ దేవి పుట్టినరోజుగా వైష్ణవ సాంప్రదాయానికి చెందిన ప్రతి మహిళ లు తమ తమ గృహాల్లో అమ్మవారి చిత్రపటాన్ని అలంకరించి ప్రత్యేక పూజలు జరిపి తన గృహాల్లో శాంతి సౌభాగ్యాలతో పాటుతమ సౌభాగ్యత్వాన్ని కాపాడాలని వేడుకొంటూ కీర్తనలు చేసి ఐదుగురు మహిళల కు తక్కువ కాకుండా తమ తమ స్తోమత ప్రకారం పలువురు మహిళలకు పసుపు బొట్టు ఇచ్చుకొని నోములు చేసుకుంటారు ఈ సందర్భంగా చనిగే గుగ్గిళ్ళతోపాటు సిరా నైవేద్య ప్రసాదాలు పండ్లు పాలను చేసి ముత్తైదువులకు వైనంగా రెండు జాకెట్ ముక్కలు టవాలు బహూకరించి పసుపు కుంకుమలు ఇచ్చి ఆశీర్వాదం తీసుకుంటారు ఈ రకంగా నిర్మల్ జిల్లాతో పాటు అన్ని వైష్ణవ ఆలయాల్లో ఆండాళ్ తిరునక్షత్ర వేడుకకు ప్రత్యేక గుర్తింపు ఉంది ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారి విగ్రహానికి తిరుమాంజనము చేసి ప్రత్యేక ఆకర్షణగా అలంకరించి ఆండాళ్ తిరువడగలే శరణం అంటూ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేస్తారు ఈ మేరకు మామడ మండలంలోని వెల్మల్ బొప్పారం లో గల ఆండాళ్ గోదా సహిత లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో ఆలయ అర్చకులు మంత్రరాజ్యం రమ్య వెంకట రామకృష్ణ దంపతులు పూజలు నిర్వహించి ఆ గ్రామ మహిళలకు పసుపు కుంకుమలను అందజేసి గోదాదేవి చరిత్రను భక్తులకు వివరించారు దస్తురాబాద్ మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహ శ్రీ వెంకటేశ్వర ఆలయాల్లోనూ అర్చకులు వేద పండితులు ఆచార్య నరేష్,కొండమాచారి ఖానాపూర్ పట్టణంలోని లక్ష్మీ వెంకటేశ్వర దేవాలయంలో రక్షకులతోపాటు వాని విద్యానికేతన్ పాఠశాలలో అర్చకులు వోద్దిపర్తి వెంకటరమణాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు కడం రామాలయంలో నిర్మల్ పట్టణంలోని దేవరకోట లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో గోదాదేవి తిరునక్షత్రం సందర్భంగా ఘనంగా పూజలు విష్ణు సహస్రనామ పారాయణాన్ని నిర్వహించారు.

# గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు

## రాజీవ్ గాంధీ పంచాయతీ రా జ్ సంఘటన్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సుభాష్ యాకరన్

**ఆదిలాబాద్ బ్యూరో జులై 28, (ప్రజా జ్యోతి)** గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అని, కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు గ్రామాల అ భివృద్ధికి పాటు పడాలని, గ్రా మాలలో మంచి పట్టు సాధిం చాలని రాజీవ్ గాంధీ పంచా యతీ రాజ్ సంఘటన్ తెలం గాణ రాష్ట్ర ఇంచార్జి సుభాష్ యాకరన్ అన్నారు. సోమవా రం బోథ్ అసెంబ్లీ నియోజక వ ర్గం నేరడిగొండ మండల కేంద్ర ములోని ఆడే గజేందర్ క్యాం పు కార్యాలయంలో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సం ఘటన్ రాష్ట్ర ఇన్చార్జి సుభాష్ యాకరణ్ నియోజ కవర్గ ప్రతి మండల ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం ముఖ్య అతిథులుగా రాజీవ్ గాంధీ పం చాయతీ రాజ్ సంఘటన్ రా ష్ట్ర ఇంచార్జి సుభాష్ యాకర్, రాజీవ్ గాంధీ పంచాయతీ రా జ్ సంఘటన్ జిల్లా అధ్యక్షులు బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పార్టీ బలోపేతం కావా లంటే ముఖ్యంగా గ్రామాలలో రాజీవ్ పంచాయతీరాజ్ సంఘ టన్ ద్వారా ప్రజల్లోకి వెళ్తూ, వారి సమస్యల్ని తెలుసుకొని ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్య లు తీర్చడం ద్వారా పార్టీ మ రింత బలోపేతం అవుతుంద ని, ఇది ఒక్క గొప్ప అవకాశం అని అన్నారు. ఆసక్తి ఉన్నవా రు మండల కన్వీనర్లుగా, గ్రామ కన్వీనర్లుగా పని చేయాలని, రానున్న రోజుల్లో వారికి పార్టీ లో గాని ప్రజల్లో కాని మంచి పే రు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్, ఇచ్చోడ మార్కెట్ కమిటీ చైర్మన్ లు , బొడ్డు గంగారెడ్డి, సత్యవతి కో టేష్, బోథ్ మార్కెట్ కమిటీ వై స్ చైర్మన్ %ూ% నేరడిగొండ మండ ల అధ్యక్షులు ఆడే



వసంత్ రా వు, ఇచ్చోడ బ్లాక్ ఆత్మ చైర్మన్ %ూ% బీంపూర్ మండల అధ్యక్షు లు కామన్ అశోక్, తలమ డు గు మాజీ ఎంపీపీ %ూ% మండల అధ్యక్షులు కళ్యాణం రాజేశ్వర్, బోథ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పో తారెడ్డి రెడ్డి, బోథ్ ని యోజకవ ర్గ ఎస్సీ సెల్ చైర్మన్ లక్ష్మణ్, బో థ్ నియోజకవర్గ మైనార్టీ చైర్మ న్ ముస్తఫా, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, మహిళా సీనియర్ నాయకు రాలు, మాజీ ఏఎంసీ చైర్మన్ ఆడే శిలా, ఇచ్చోడ మండల అధ్యక్షులు కళ్లెం నారాయణ రెడ్డి, సిరికొండ మండల అధ్య క్షులు షేక్ ఇమామ్ , తాంసి మండల అధ్యక్షులు కొడాల నారాయణ , అన్ని మండలాల నాయకులు, కార్య కర్తలు మా జీ సర్పంచులు, ఉప సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, మా జీ జెడ్పిటిసిలు , మాజీ ఎంపీపీ లు తదితరులు పాల్గొన్నారు.

## అనర్హులను తొలగించలేక అర్హులపై కేసులను నమోదు చేయడం సరికాదు

### గ్లోబల్ హ్యూమన్ అసోసియేషన్ వెల్లడి

**ఖానాపూర్ జులై 28 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ పట్టణంలోని కొమురం భీం చౌరస్తాలో గల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో జరుగుతున్న సర్వేలో అనర్హులను తొలగించి అర్హులకు న్యాయం చేయాలని నర్సడే గ్లోబల్ హ్యూమన్ రైట్ అసోసియేషన్ ఖానాపూర్ మండల అధ్యక్షుడు మూలంకల మురళి, ప్రధాన కార్యదర్శి షేర్ భూమేష్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీలో పర్యటించి ఇళ్లను పరిశీలించారు. అధికార యంత్రాంగం వైఫల్యం తోనే అనర్హులకు ఇల్లు మంజూరయ్యాయి అని అన్నారు. అనర్హులను తొలగించాలని నిరసన తెలిపిన అర్హులైన పేదలపై కేసులు నమోదు చేయడం సరి కాదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు లో బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సకాలంలో సర్వేను పూర్తి చేసి బాధిత నిరుపేదలకు ఇల్లును కేటాయించాలని కోరారు. లేనియెడల హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేదలకు మద్దతుగా చట్టబద్ధంగా



ముందుకు వెళ్తామని హెచ్చరించారు.

# అది జాబ్ మేళా కాదు.. బీఆర్ఎస్ మేళా

- ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నిర్వహించిన జాబ్ మే ళా ఓ బోగస్
- ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వ డం లేదన్నది పచ్చిఅబద్ధం
- స్థానిక ఎన్నికల్లో లబ్ది కోసమే అబద్ధాలు
- యూరియా సరఫరా కేంద్ర ప్ర భుత్వ బాధ్యత
- బీజేపీ నాయకులు సోయి లే కుండా మాట్లాడుతున్నారు
- రైతులు ఎం పీ, ఎమ్మెల్యేలను నిలదీయండి
- డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో, జులై 28, (ప్రజాజ్యోతి)** ప్రభుత్వం ఉద్యోగాలివ్వడం లేదన్నది ముమ్మాటికి అవాస్త వమని అబద్ధాలు మాట్లాడితే ప్రజలు అసహ్యించుకుంటారని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. సోమవారం కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాల యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన బీఆర్ఎస్, బీజేపీ నేతలపై తీవ్ర విమర్శలు గుప్పిం చారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిరు ద్యోగులకు ఉద్యోగా లిచ్చిన వి షయం మర్చిపోయారా అని ప్రశ్నించారు. మీ పార్టీ అధికా రం లో ఉన్న పదేళ్ల లో లక్షా35 వేల ప్రభుత్వ ఉద్యోగాలి స్తే కాంగ్రెస్ సర్కార్ కేవలం 18 నె లల్లో 60వేలకు పైగా ఉద్యోగా లిచ్చిందని గుర్తు చేసారు. ప్రై వేట్ లో కూడా ఇప్పటివరకు దాదాపు 2లక్షల 75 వేల ఉ ద్యోగాలిచ్చిందన్నారు. కేవలం రానున్న స్థానిక ఎన్నికల్లో రాజ కీయ లబ్దిపొందేందుకు అబద్దాలు మాట్లాడుతున్నారని విమ ర్శించారు. ప్రజలెవరూ మీ మా టలు నమ్మేస్థితిలో లేరన్నారు. ఎందుకంటే మీ వెంట ఉండి నాయకులు కాని ప్రజలు కాద న్నారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే గా 15 ఏళ్లు పాలించిన జోగు రామన్న స్వంత ఊర్లో ఒక్కరికి న్నా ఇల్లు కట్టించిండా అని ప్ర శ్నించారు. కుటుంబ రాజకీ యాలకే ప్రాధాన్యమిచ్చారు తప్పితే ప్రజల గురించి పట్టిం చుకోలేదన్నారు.




తమ ప్రభు త్వం రికార్డు స్థాయిలో 21వేల కోట్ల రుణ మాఫీ, తొమ్మిది రో జుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా కొత్త రేషన్ కార్డులు ఇచ్చింద న్నారు. మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణం, 500లకే గ్యా స్ సిలిండర్, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, పేదలకు ఇందిరమ్మఇండ్లు లాంటి ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. మంచి గా పని చేస్తున్న ప్రభుత్వం పై అనవసర అబద్దాలతో బురద చల్లాలని చూస్తే వచ్చే ఎన్నిక ల్లో మీకు పుట్ట గతులుండ వన్నారు. ఇక బీజేపీ ప్రజాప్రతి నిధులు రాష్ట్ర ప్రభుత్వ పథకా లను తమవిగా ప్రచారం చేసుకోవడానికి సిగ్గుండాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో కేంద్రానికి ఎంత మాత్రం సంబంధం లేద న్నారు. అటు యూరియా విషయంలోనూ బీజేపీ నేతలు ప్రజ లను తప్పుతోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. రైతులకు సరి పడా యూరియా సరఫరా చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదని అన్నారు. గ్రామాల్లో యూరి యా కొరత ఉంటే బీజేపీ ఎంపీ ఎమ్మెల్యేలు ఎందుకు సరఫరా చేయడం లేదని నిలదీయండ ని సూచించారు. స్థానిక ఎన్ని కల్లో ఓట్ల కోసం బీఆర్ఎస్ బీ జేపీ లు చెప్పే చిల్లర మాటల ను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞ ప్తి చేశారు. అలాంటి పార్టీ లకు స్థానిక ఎన్నికలలో తగిన బుద్ది చెప్పాలని, ప్రజలను కోరారు. ఈ మీడియా సమావేశంలో నాయకులు గిమ్మసంతోష్, దేవి దాస్ చారి, సుధాకర్ గౌడ్, ఇర్ఫాన్, పోతారెడ్డి, ఎంఏ షకీల్, రాజేశ్వర్, అశోక్, రాంరెడ్డి, అ జ్మత్, లతా, శ్రీలేఖ, సోనియా మంథని తదితరులు పాల్గొన్నా రు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



**నార్నూర్ జూలై 28 (ప్రజాజ్యోతి):** వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల లో ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని హెచ్ ఈఓ తులసి దాస్ అన్నారు. సోమవారం మండలంలోని ఎంపల్లి జై. జి గ్రామాల్లో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య పరీక్షలు చేసిన అనంతరం మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్ వైజర్ చౌహన్ చరణ్ దాస్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని, ప్రతిఒక్కరు వ్యక్తిగత పరిశు భ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మురికి నీరు నిల్వ ఉండటంతో దోమలు వృద్ధి చెంది వ్యాధులకు కారణవ-పుతాయని తెలిపారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆడే దినేష్..ఏఎన్ఎం శ్యాముఖ హెల్త్ అసిస్టెంట్లు , జవహర్, ఆడే దినేష్, ఆశా కార్యకర్తలు మోతు బాయ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్యకు ఘన సన్మానం



**బజార్హత్నూర్ జూలై 28 (ప్రజాజ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా నూతనంగా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య కు బజార్ హత్నూర్ మండలం లోని.తన సొంత గ్రామంలో దెగమా యందు ఆదిలాబాద్ జిలా గ్రంథాలయ చైర్మన్ గా నియామితులైన మాలేపుల నర్సయ్య కు , కాంగ్రెస్ పార్టీ బోత్ ఇంచార్జి, ఆడే గజేందర్ ను,ఆదివాసీ పర్దన్ సమాజ్ సేవ సంఘం, ఆదిలాబాద్ జిల్లా కమిటీ, తరపున. అధ్యక్షులు, ఉయక సుదర్శన్, వారిని ఘనంగా శాలువా తో సత్కారించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఆంధ్ సమాజ్, రాష్ట్ర అధ్యక్షుడు మరియు మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్, జల్కే పాండురంగ్,అర్కా సత్యనారాయణ, సీడమ్, ఉతం, ఆదివాసీ గిరిజన నాయకులు. గ్రామ పెద్దలు. యువకులు. తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవింగ్ లైసెన్స్ కోల్పోయిన యువకుడు

**కడెం, జూలై 28 (ప్రజాజ్యోతి) :** కడెం నుండి లింగాపూర్ కు ప్రయా ణిస్తున్న యువకుడు తన డ్రైవింగ్ లైసెన్స్ ను కోల్పోయిన ఘటన 13 రోజుల క్రితం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం కడెం మండలం లింగాపూర్ గ్రామా నికి చెందిన అనపర్తి కళ్యాణ్, తన స్వంత పని నిమిత్తం లింగాపూర్ నుండి కడెం కు వచ్చి, పని ముగిసిన అనంతరం




తిరుగు ప్రయాణంలో కడెం నుండి లింగాపూర్ వెళ్తున్న సమయంలో మార్గమధ్యంలో తన జేబు నుండి డ్రైవింగ్ లైసెన్స్ కింద పడిపోయింది అని అన్నాడు. అనంతరం తన మిత్రులతో కలిసి ఎంత వెతికినా లైసెన్స్ దొరకలేదు అని బాధిత కళ్యాణ్ తెలిపాడు. తన డ్రైవింగ్ లైసెన్స్ నంబర్ %ు%1820200002068 అని తెలిపాడు. దయచేసి ఆర్టీఏ అధికారులు మరల తన డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించాలని, బాధిత అనపర్తి కళ్యాణ్ ఆర్టీఏ అధికారులను కోరుతున్నాడు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**రామకృష్ణాపూర్, జూలై 28(ప్రజాజ్యోతి):** మతిస్థిమితం లేని గుర్తుతెలియని వ్యక్తి మరణించిన ఘటన రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం (45 నుండి 50) సంవత్సరాల వయసు గల వ్యక్తి పులిమడుగు గ్రామంలోని నేషనల్ హైవే అండర్ బ్రిడ్జి కింద మరణించి ఉన్నాడని, మృతదేహంపై గోధుమ రంగు ప్యాంటు, ఎరుపు రంగు టీ షర్టు, గోధుమ కలర్ టీ షర్టు, నలుపు రంగు స్వెటర్ ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని మంచిర్యాల లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఏఎస్ఐ వెంకన్న తెలిపారు. మరణించిన వ్యక్తి వివరాలు తెలిసినవారు ఆర్కెపి ఎస్ఐ 87126 56572, ఏఎస్ఐ 9441278634 నెంబర్లలో తెలియజేయాలన్నారు.

# 140 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసిన

### ఉపాధ్యాయుడు వెన్నం అంజయ్య



ఖానాపూర్ జూలై 28 (ప్రజాజ్యోతి ) నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని ప్రభుత్వ హై స్కూల్ మస్కాపూర్ పాఠశాల తెలుగు స్కూల్ అసిస్టెంట్ వెన్నం అంజయ్య తన స్వంత ఖర్చుతో పాఠశాలలో 6వ తరగతి చదివే 140 మంది విద్యార్థులకు తెలుగు చూచివ్రాత నోట్ బుక్స్,పెన్సిల్,ఎరైసర్, షార్పనర్ స్టడీ మెటీరియల్స్ అందజేసి ఉదారతను చాటుకున్నారు ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు విద్యార్థులకు వాటిని పంపిణీ చేసిన అనంతరం మాట్లాడుతూ చేతి వ్రాత బాగుంటేనే భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. ప్రతి రోజు ఒక పేజీ వ్రాసి, రాసే విధానాన్ని పెంపొందించుకోవాలన్నారు. చేతిరాతతో వ్యక్తిత్వం కూడా మెరుగుపడి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని చెప్పారు. అంజయ్య మాట్లాడుతూ ఉన్నత విద్య అభ్యసించేందుకు పిల్లలను ప్రేరేపించేందుకే స్టడీ మెటీరియల్ అందజేశనని అన్నారు ఈ కార్యక్రమంలో కుర్ర శేఖర్,షేక్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు

# నేడు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు వైద్య విధాన పరిషత్ కమిషనర్

ఆదిలాబాద్ బ్యూరో జులై 28, (ప్రజా జ్యోతి) ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తె లంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డా. జె. అజయ్ కు మార్ నేడు జిల్లా కు రానున్నా రు. ఉదయం 11 గంటలకు జి ల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసు పత్రి సందర్శన, ప్రైవేట్ ఆసు పత్రి ఆకస్మిక తనిఖీ, మధ్యా హ్నం 12 గంటల కు ఆడ గ్రా మంలోని ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం సందర్శన, 1.3 0 గంటల కు జైనూర్ మండల కేంద్రంలో ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సం దర్శన, 3.15 గంట లకు ఉ ట్నూర్ లోని సామాజిక ఆరోగ్య కేంద్రం సందర్శన కార్యక్రమాలలో పాల్గొననున్నారు.

# కారుణ్య నియామకం అభ్యర్థు లు నైపుణ్యం పెంచుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

### అభ్యర్థులకు కారుణ్య నియా మకాల పత్రాలు



ఆదిలాబాద్ బ్యూరో జులై 28, (ప్రజా జ్యోతి) కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగం సాధించిన అభ్యర్థు లు తమ నైపుణ్యాన్ని పెంపొం దించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు.మర ణించిన ప్రభుత్వ ఉద్యోగులపై ఆధారపడిన (33) మందికి కా రుణ్య నియామక కౌన్సెలింగ్ గత 15 న ఆదిలాబాద్‌లోని అ దనపు కలెక్టర్ ఛాంబర్‌లో ని ర్వహించబడిన 33 మందిలో ఆఫీస్ సబార్డినేట్లుగా కేటా యింపు/పోస్టింగ్ కోసం వివిధ విభాగాలలో ఖాళీల లభ్యత వారి విద్యార్హతలకు లోబడి 13 మందికి సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నియామక పత్రాలు అందజేశారు. ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ వివిధ శాఖలలో వివి ధ విభాగాలలో నియమితులై న అభ్యర్థులు కార్యాలయ స బార్డినేట్ లు, జూనియర్ అసి స్టెంట్ లు, టైపిస్టులు, టెక్నికల్ విభాగాలలో నియమితులైన వారు ఆయా శాఖలలో తమ విధులను సక్రమంగా నిర్వహిం చాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని, ఏఓ వర్ణ, , తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



నిర్మల్ జిల్లా ప్రతినిధి , జూలై 28 (ప్రజాజ్యోతి)జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన బాలశక్తి కార్యక్రమం కింద సోమవారం నిర్మల్ పట్టణంలోని ఈద్గామ్ చౌరస్తాలోని ప్రభుత్వ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఆర్థిక సాక్షరతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీ రామ్ గోపాల్ మాట్లాడుతూ, రాష్ట్రంలోనే మొదటిసారిగా నిర్మల్ జిల్లాలో బాలశక్తి కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టడం గర్వకారణమన్నారు. ప్రతి విద్యార్థికి బ్యాంకింగ్ పద్ధతులు, ఆర్థిక నైపుణ్యాలపై అవగాహన అవసరం అని తెలిపారు. నేటి డిజిటల్ యుగంలో సైబర్ మోసాల ప్రబల నేపథ్యంలో ఆర్థిక జాగ్రత్తలపై విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బార్టర్ వ్యవస్థ నుండి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటుకు దారితీసిన పరిణామాలపై, ఆర్‌బీఐ పాత్ర, బ్యాంకుల జాతీయీకరణ అవసరం వంటి అంశాలపై సమగ్ర సమాచారం అందించారు. అలాగే, సేవింగ్స్ అకౌంట్లు , రికరింగ్ డిపాజిట్ , టర్మ్ డిపాజిట్ కరెంట్ అకౌంట్లు వంటి ఖాతాల రకాలపై వివరించారు. బ్యాంకు కస్టమర్, నాన్ కస్టమర్ మధ్య తేడాలు, బ్యాంకింగ్ సేవలపై స్పష్టతనిచ్చారు. చెక్కుల జాగ్రత్తలు, రుణాల వర్గీకరణ, మూడవ పార్టీకి చెక్కులిచ్చే విషయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బేరర్, ఆర్డర్, స్టేల్, అవుట్‌డేటెడ్ చెక్కుల విషయాలను వివరించారు. భద్రతతో కూడిన రుణాలు (హెూం, గోల్డ్, బిజినెస్, ఎడ్యుకేషన్), భద్రత లేని వ్యక్తిగత రుణాల మధ్య తేడాలపై అవగాహన కల్పించారు. అలాగే, ఆర్థిక విధానాలు, డిజిటల్ లావాదేవీలు, రిజర్వ్ బ్యాంక్ విధానాలు (మానిటరీ పాలసీ, క్రెడిట్ పాలసీ, సిఆర్ఆర్, ఎస్ఎల్ఆర్, రెపో రేట్, రివర్స్ రెపో రేట్) క్యాసా డిపాజిట్లు, వడ్డీ రేట్లు తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. సైబర్ భద్రత నేపథ్యంలో ఓటీపీ, నెట్ బ్యాంకింగ్ పాస్‌వర్డ్, సీవీవీ నంబర్లు ఇతరులతో పంచుకోవద్దని, సైబర్ మోసాల నుంచి ఎలా కాపాడుకోవాలో సూచనలు అందించారు. ఐ ఎమ్ పీ ఎస్ లావాదేవీలను వివరించారు. విద్యార్థులు ఆసక్తితో పాల్గొని ప్రశ్నలు అడిగి తగిన జ్ఞానం సంపాదించారు. ఈ కార్యక్రమంలో డిటిడిఓ అంబాజీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించండి

### ప్రజావాణిలో 114 దరఖాస్తు లు స్వీకరణ

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ బ్యూరో జులై 28, (ప్రజా జ్యోతి) ప్రజావాణి కార్యక్రమంలో వచ్చి న దరఖాస్తులను తక్షణమే ప రిశీలించి పరిష్కరించాలని జి ల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశిం చారు. అదిలాబాద్ జిల్లా కలె క్టరేట్ సమావేశ మందిరంలో సోమ వారం నిర్వహించిన ప్ర జావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామ లాదేవి, ట్రైనీ కలె క్టర్ సలోని లు పాల్గొని, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజ ల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 114 దరఖాస్తులు స్వీకరించగా, భూ సమస్యలు, పెన్షన్లు, విద్యుత్ సమస్యలు, విద్య, వైద్యం తదితర విభా గాలకు సంబంధించినవిగా తెలిపారు. అర్జీలను సంబంధిత అధికారు లకు అందజేసి, వాటిని క్షుణ్ణం గా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశిం చారు. ప్రజల సమస్యల పరి ష్కారమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొ న్నారు. ఈ గ్రీవెన్స్ లో ఆర్ డి ఓ స్రవం తి, ఆయా శాఖల జిల్లా అధికారులు, ఉన్నారు.

# జివో నం 49 రద్దు చేయాలని కలెక్టరేట్ వద్ద మహా ధర్నా

- కుమ్రం భీం ఆదివాసి భవన్ నుంచి ర్యాలీగా కుమ్రం భీం విగ్రహానికి పూలమాల వేసి కలెక్టరేట్ వరకూ భారి ర్యాలీ
- రాష్ట్ర ప్రభుత్వముపై నిప్పులు చెరిగిన ప్రజసంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు
- జివో నం 49 రద్దు చెసే దాకా మా ఉద్యమాన్ని ఆపేది లేదూ ఆని స్పష్టం
- వెంటనే రద్దు చేయాకుంటే ఆదివాసి తుడుందేబ్బ అధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తాం
- ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందేబ్బ రాష్ట్ర అధ్యక్షులు కోట్నక విజయ్ కుమార్



కొమరం భీం జిల్లా ప్రతినిదిజూలై 28 (ప్రజాజ్యోతి) కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలక్టరేట్ వద్ద ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆదివాసి సంఘాల అధ్వర్యంలో జివో నం 49 ను రద్దు చేయాలని మహా ధర్నా కార్యక్రమం చేసీ నిరసన తెలిపారు. ధర్నా కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు కోవ విజయ్ కుమార్ వ్యవ హరించారు తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు కొట్నక విజయ్ కుమార్ అధ్వర్యంలో మహ ధర్నా కార్యక్రమంలో భారీ సంఖ్యలో ఆదివాసి ప్రజలతో పాటు ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీ వర్గల ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు సిర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబూ మాజి జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు



కృష్ణరావు బిజేపి బిఆర్ఎస్ వామపక్షాలు సీపీఐ సిపిఎం వివిధ ప్రజా సంఘాల నాయకులూ పాల్గొని మద్దతు తెలిపారు. సంధర్భంగా రాష్ట్ర తుడుం దేబ్బ అధ్యక్షులు కొట్నాక విజయ్ కుమార్ మట్లాడుతూ జీవో నం 49 పూర్తిగా రద్దు చెసేదాకా ఉద్యమాన్ని ఆపేది లేదూ మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు, ఆదివాసీలను మోసం చేయటానికి తాత్కాలిక నిలిపివేత సర్కులర్ జారీ చెసే ముందూ పూర్తిగా రద్దు ఎందుకు చేయలేదు రద్దు చెసే అధికారం ఉన్న కూడా చేయలేదు అంటే రాజకీయా పన్నగమే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా తాత్కాలికంగా నిలిపివేసి బిస్కెట్లు వేస్తే ఆదివాసులు నమ్ముతారు అంటే అది మీ భ్రమే ఆని రాష్ట్ర ప్రభుత్వము పై ధ్వజమెత్తారు. అలాగే ఆదివాసి లను మోసం చేయటానికి ఎవరైనా అనుకున్న ఎట్టి పరిస్థితులలో కూడా వదిలేది లేదూ అని ఎంతటి వారైనా ఎవరైనా ఉపేక్షించేది లేదూ అని అటవి శాఖ అధికారులను ఉద్దేశించి పోడు భూముల విషయంలో ఆదివాసి ప్రజలను విచక్షణారహితంగా దాడులు జరిగినా సంఘటనలు ఎన్నో ఉన్నాయని ఆ గాయాలు ఇప్పటికీ కూడా మానలేదు మళ్ళీ జివో 49 వలన అది వాసులకే కాదు అన్ని వర్గాల వారికి నష్టమే కాబట్టీ కచ్చితంగా వెంటనే జివో 49 రద్దు అయ్యే దాకా ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని తెలిపారు. వివిధ పార్టీలు వివిధ సంఘాల నాయకులూ తదితరులు మట్లాడుతూ తాము సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు మీ ఉద్యమానికి మేమూ సిద్ధమే ఆని మద్దతు తెలిపారు జిల్లా కలెక్టరు అందుబాటులో లేకపోవడంతో అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ కి జివో నం 49ను పూర్తిగా రద్దు చేయలని తీర్మాణ పత్రాన్ని అందించారు కార్యక్రమంలో వివిధ ఆదివాసి సంఘాల నాయకులూ, ప్రజ సంఘాల నాయకులూ వివిధ పార్టీల జిల్లా నాయకులూ మండా లాల నాయకులూ జిల్లాలోని అన్ని మందాలల తుడుందేబ్బ నాయకత్వంతో పాటుగా ఆదివాసి ప్రజలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ కళావేదికలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సమీక్ష

## బాల కళా కీర్తి జాతీయ పురస్కారం అందుకున్న సమీక్ష





**రామకృష్ణాపూర్, జూలై 28(ప్రజాజ్యోతి):** విశాఖపట్నంలోని శుభం కన్వెన్షన్ హాల్లో ఆదివారం శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన 150 వ శతాధిక కవి సమ్మేళనం అందరిని అలరించింది. జాతీయ కవిసమ్మేళనం 27 జూలై 2025 ఆదివారం శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తి మండ ప్రతాప్ సారధ్యంలో, జాతీయ అధ్యక్షురాలు జి ఈశ్వరి భూషణం ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. ఈ సమ్మేళన కార్యక్రమంలో రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన సమీక్ష ఆర్ట్స్ అకాడమీ చిన్నారి ఎర్రవెల్లి సమీక్ష నృత్య ప్రదర్శన చేసి అలనాటి మహానటిని గుర్తు చేసింది. కళా రంగంలో సమీక్ష అతి చిన్న వయసులోనే కూచిపూడి, జానపదం, కరాటే, యోగా, కర్రసాము తదితర విద్యల్లో విశేష ప్రతిభ కనబరిచి దేశవ్యాప్తంగా అనేక ప్రదర్శనలు ఇస్తూ బహుముఖ ప్రజ్ఞాశాలిగా అందరి మన్నలను పొందింది. చిన్నారి ప్రతిభను గుర్తించి తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, గోదావరి సోషల్ అండ్ కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహానటిగా గుర్తించి బాల కళా కీర్తి జాతీయ పురస్కార అవార్డును అందజేయడం జరిగింది. సందర్భంగా సమీక్ష ఆర్ట్స్ అకాడమీ చైర్ పర్సన్ ఎర్రవెల్లి మెర్సీ రాణి చిన్నారి సమీక్షకు, శ్రీశ్రీ కళావేదిక సభ్యులందరికీ, గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ చైర్మన్ శ్రీ శ్రీ కళావేదిక కత్తి మండ ప్రతాప్ కుమార్, జాతీయ అధ్యక్షురాలు జి ఈశ్వరి భూషణం, జాతీయ మహిళా అధ్యక్షురాలు చిట్టె లలిత, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పార్థసారథి, జాతీయ మీడియా ప్రతినిధి ఎస్ అమ్ము బమ్మిడి, రాష్ట్ర మహిళా జిల్లా అధ్యక్షురాలు కట్ట భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# విద్యార్థులకు నా ణ్యమైన విద్య అందించాలి

### పాఠశాలల్లో విద్యార్థుల హాజ రు శాతం పెంచాలి: కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో జులై 28, (ప్రజా జ్యోతి)** పాఠశాలల్లో విద్యార్థులకు మె రుగైన నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. సోమ వారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించా రు. ఈ సమావేశంలో జిల్లా వి ద్యాశాఖ అధికారి, డిపిఓ- ఎస్ ఎస్ శాఖల సెక్టోరల్ అధికారు లు, అన్ని మండలాల విద్యా అధికారులు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు, ఎం ఐ ఎస్ కో ఆర్డినేటర్లు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, అలాగే 20 కంటే ఎక్కువ వి ద్యార్థులు నమోదు కాలేని పా ఠశాలల హెచ్ఎంలు పాల్గొన్నా రు.జూలై 24 నుండి 28, 2025 వరకు డి ఎస్ ఈ-ఎఫ్ ఆర్ ఎస్ హాజరు, నివేదికలు మం డల, కాంప్లెక్స్, పాఠశాల వారీ గా సమీక్షించారు. ఇంకా డి ఎస్ ఈ-ఎఫ్ఆర్ఎస్ లో నమోదు కాలేని విద్యార్థుల వివరా లు పరిశీలి ంచారు. ఎఫ్ ఆర్ ఎస్ హాజరు శాతం పెంపుపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక లు రూపొందించాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. విద్యార్థుల హాజరు మెరుగుపర్చడంలో ప్ర తి స్థాయిలో సమన్వయం అవ సరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కెజిబివి, పా ఠశాలల్లో హాజరు శాతం తక్కు వుగా ఉన్న సందర్భంగా విద్యా ర్థులు బోనాలు పండుగ , అనా రోగ్య సమస్యలు, తదితర వివి ధ కారణాలతో పాఠశాలకు హాజరుకావడం లేదని కలెక్టర్ కు వివరించారు. వివిధ కార ణాలతో విద్యార్థులు పాఠశాల కు హాజరు కాకపోవడంతో, హా జరు శాతం మరీ తక్కువగా ఉ న్న వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహిం చి హాజరుశాతాన్ని పెంచాలని, అడ్మిషన్లు పెరగాలని ఆదేశిం చారు. అలాగే పెండింగ్ నిర్మా ణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఓపెన్ స్కూల్ కు సంబంధించి లక్ష్యా లను ఆగస్టు 20 వరకు పూర్తి చేయాలని, ఎస్ ఎస్ సి, ఇంట ర్ లో అడ్మిషన్లు ఎక్కువగా చే యాలని, ప్రతిగ్రామాల్లో టామ్ టామ్ , చేయాలనీ, సర్వే లు జ రిపి అందరికీ అవగాహన క ల్పించి జిల్లా టార్గెట్ ను సాధిం చాలని అన్నారు.ఈ సమావే శం లో ట్రైనీ కలెక్టర్ సలోని, వి ద్యాశాఖ ప్రధానోపాధ్యాయు లు, ఉపాధ్యాయులు,కాంప్లెక్స్ హెచ్ ఎం లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్ట్ 5న ఎస్ టి యు భవన్‌లో జాబ్ మేళా

**ఆదిలాబాద్ బ్యూరో, జులై 28, (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రభుత్వ టాస్క్ ఆర్గ నై జేషన్ టాస్క్ స్టేట్ ఆర్గనైజేష న్ ప్రదీప్ కుమార్, ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాబ్‌మేళా కార్యక్రమానికి నిరుద్యోగులకు సంబంధించి కలెక్టర్ రాజ ర్షి షా సోమవారం కలెక్టరేట్ స మావేశ మందిరంలో పోస్టర్ ను విడుదల చేసి ఈ సమావేశంలో మాట్లాడుతూ జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వ ర్యంలో వచ్చేనెల ఆగస్ట్ 5 న ఎస్ టి యు భవన్ లో ఉద యం 10.30 గంటలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలి పారు. ఈ జాబ్ మేళా లో దా దాపు ఐటీ నోన్ ఐటి, కంపెనీలు వివిధ రంగాలలో ఉద్యోగ అవకాశా లు కల్పించ నున్నట్లు పేర్కొ న్నారు. ఎస్సై నుండి పి జి వరకూ అర్హత కలిగిన యు వతకు టెక్నికల్, నాన్ టెక్ని కల్ రంగాల్లో ఉద్యోగ అవకా శాలు లభించనున్నాయని, అభ్యర్థుల భాగస్వామ్యాన్ని పెంచేందుకు సంబంధిత అధికారులు, డిగ్రీ కళాశాల ప్రిన్సి పల్స్, ఇతర సంస్థల ప్రతి నిధులు కృషి చేయా లని సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులను ప్రోత్సహించి జాబ్ మేళాలో భాగస్వామ్యం కల్పిసైత చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామ లాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని , రమేష్, మున్సి పల్ కమిషనర్ సీవీయన్ రాజు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణాపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

## అక్రమ మానవ రవాణాకు వ్యతిరేకంగా పోస్టర్ల విడుదల




**ఆసిఫాబాద్ జూలై 28 (ప్రజాజ్యోతి)** ప్రపంచ అక్రమ మానవ రవాణా వ్యతిరేక రోజును జూలై 30 న పురస్కరించుకొని సోమవారం శూర్ స్వచ్ఛంద సంస్థ రూపొందించినటువంటి పోస్టర్లను ఆసిఫాబాద్ మండల జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లోని బాలరక్ష భవన్ లో డిసిపిఓ బుర్ల మహేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుకబడిన గిరిజన ప్రాంతమైన ఆసిఫాబాద్ జిల్లాలో మానవ అక్రమ రవాణాపై ప్రభుత్వంతో కలిసి స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని బాలరక్ష భవన్ సిబ్బంది సహకారం తీసుకొవలని ఎన్జీవో ప్రతినిధులకు తెలిపారు. ఇటీవల అమాయక గిరిజనులను ఆసరాగా చూసుకొని రాజస్థాన్ మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన కొన్ని ముఠాలు ఇక్కడి వారితో కలిసి ఉద్యోగ ఉపాధి కల్పిస్తామని చెప్పి ఇతర రాష్ట్రాలకు అమ్మడం జరుగుతుందని దీని పై గ్రామాల్లో గిరిజన తండాల్లో గ్రామాల్లో అనుమాన స్పదంగా కనిపించే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అలాంటి సంఘటనలు ఎదురైతే వెంటనే 1098, 181, 100, 112 ఎమర్జెన్సీ నెంబర్లకు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాల రక్ష భవన్ సిబ్బంది శ్రావణ్ కుమార్, బాల ప్రవీణ్ కుమార్, నాసిర్ ఉస్మాన్, షూర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు జిల్లా సమన్వయకర్త సంతోష్ కుమార్, ప్రభు దేవాజి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకాంక్ష హాట్ ఈ నెల 30 నుండి ఆగస్ట్ 3 వ రకూ

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో జులై,28, (ప్రజా జ్యోతి)** భారత ప్రభుత్వం నితి ఆయో గ్ మార్గదర్శకత్వంలో, ఆదిలా బాద్ జిల్లా పరిపాలన "వోకల్ ఫర్ లోకల్" ఆత్మను ప్రోత్స హిం చే "ఆకాంక్ష హాట్" అనే ప్రదర్శనను ఈ నెల 30 నుండి ఆగస్టు 3వ తేదీ వరకు కొన సాగిచాలని, ప్రతి రోజు ఉద యం 11:00 గంటల నుండి సాయంత్రం 6:00 పి ఎం,గం టల వరకు, టిటిడి %ుణ ఖుశ్రీఖుఅ మీుఅఖుజ్ఞుఎ% కలెక్టర్ చౌక్, ఆదిలాబాద్ లో నిర్వహిం చనుందని జిల్లా కలెక్టర్ సోమ వారం తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ మండలాల నుంచి వ చ్చిన స్థానిక మహిళా స్వయం సహాయ సంఘాలు (ఎస్ ఎచ్ జి ఎస్), కళాకారులు, గిరిజన పారిశ్రామికవేత్తలు కలిపి 20కు పైగా స్టాల్స్ ఏర్పాటు చేయను న్నారు. వీటిలో: గిరిజన సంప్ర దాయ, తినుబండారాలు, ఔషధ గుణాల కలిగిన ఉత్ప త్తులు,చేతితో తయారు చేసిన వస్త్రాలు, ఆర్గానిక్ పంటలు, సాంస్కృతిక అలంకరణ వస్తు వులు లాంటి స్థానిక ఉత్పత్తు లు ప్రదర్శించబడతాయని, ఆదిలాబాద్ జిల్లా వాసులం దరికీ, ప్రభుత్వ శాఖల ఉ ద్యోగులు, విద్యా సంస్థల స భ్యులు, సామాజిక వేత్తలు, ప్రజలందరినీ హాట్‌ను సంద ర్శించి స్థానిక కళాకారులు, ఉత్పత్తిదారులను ప్రోత్సహిం చాలని అన్నారు. ఇది మన ప్రదేశాన్ని అభివృద్ధి చేసే పథం. మనమంతా కలసి ఆకాంక్ష యొక్క ఆత్మను ఉత్సవంగా జరుపుకుందాం! అని పేర్కొన్నారు.

# పది ఏండ్లు నిర్వర్యం అయిన రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వం లో మంజూరు చేసాం

### కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**బెల్లంపల్లి, జూలై 28(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలంలోని కిష్టంపేట రైతు వేదికలో తాండూర్ మండలానికి సంబంధించిన 475 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను స్థానిక తహసిల్దార్ మరియు స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు లబ్ధి పొందాలన్నా రేషన్ కార్డు ప్రామాణికం అని కానీ గత 10 ఏళ్లలో నూతన రేషన్ కార్డులు మంజూరు చేయకుండా. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులు పెట్టిందని కానీ ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన మాట మేరకు రేషన్ కార్డు ఇవ్వడమే గాక రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా సంక్షేమం దిశగా పాలన సాగిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల్ని స్వీకరించిన జిల్లా ఎస్పీ డా: జి.జానకి షర్మిల

**నిర్మల్ జిల్లా ప్రతినిధి జులై 28( ప్రజా జ్యోతి )** సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం లో ప్రజాఫిర్యాదులు జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి నిర్వహించారు నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆర్జీదారుల ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వాళ్ల సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశించారు.

